# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 316 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం ● 27, మే 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

గద్వాల(ఐజ),మే26(నమస్తే ఉదయం): ఐజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన భీమన్న (46) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. వ్యవసాయ పొలంలోని బోరు మోటార్ కు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్ ఆన్ చేస్తున్న క్రమంలో భీమన్నకు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈదురు గాలులకు ట్రాన్స్ ఫార్మార్‌కు ఉన్న ఎయిర్ బ్రేక్ కాపర్ తెగిపడటం వల్ల ఈ షాక్ తగిలింది. మృతుడికి భార్య లత, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు భీమన్న

# గాలి వాన బీభత్సం!

- రాష్ట్రవ్యాప్తంగా పలు ఘటనల్లో 12 మంది మృతి..!
- కూలిన చెట్లు, స్తంభాలు, ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పులు
- ఉరుములు, మెరుపుల వాన.. విద్యుత్‌కు అంతరాయం
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్రత అధికం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో షెడ్డు గోడ కూలి నలుగురు, పిడుగుపాట్లకు ఇద్దరు రైతులు, బాలుడి దుర్మరణం
- సిద్దిపేట జిల్లాలో కోళ్లఫారం గోడ కూలడంతో ఇద్దరు, మేడ్చల్ జిల్లాలో బైక్‌పై కొమ్మలు పడి మరో ఇద్దరి మృతి
- హైదరాబాద్‌లో వణికించిన గాలులు... స్తంభించిన ట్రాఫిక్





హైదరాబాద్, (నమస్తే ఉదయం): రాష్ట్రవ్యాప్తంగా గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కూడిన వానకు ప్రజలు వణికిపోయారు. గాలివాన తీవ్రత ఉమ్మడి పాలమూరులో ఎక్కువగా ఉంది..! నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు కొమ్ముగుట్టలో నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు గోడ కూలి నలుగురు మృతి చెందారు. గ్రామానికి చెందిన మల్లేష్ (38) రెండు నెలల క్రితం పొలంలో షెడ్డు నిర్మాణం చేపట్టాడు. పక్క గోడలు నిర్మిస్తున్నారు. మల్లేష్, భార్య పార్వతమ్మ, కుమారుడు రాజు, కుమార్తె అనూష (11) అక్కడికి వచ్చారు. కూలీలతో కలిసి పనిచేస్తుండగా వర్షం మొదలైంది. దీంతో గోడ పక్కన కూర్చున్నారు. ఇంతలోనే అది కూలి వారిపై పడింది. మల్లేష్, అనూషతో పాటు పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన కూలీలు చెన్నమ్మ(37) రాములు(40) అక్కడికక్కడే మృతి చెందారు మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కాగా, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా తిమ్మాయి పల్లిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిపై చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. యాదాద్రి జిల్లా బొమ్మలరామారంనకు చెందిన నాగిరెడ్డి రామిరెడ్డి, ధనంజయ్య కీసర నుంచి శామీర్‌పేట వెళు తుండగా ఈ ఘటన జరిగింది. బైక్ నడుపుతున్న రామిరెడ్డి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. తోటి ప్రయాణికులు గమనించి ధనంజయ్యను ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. బంధువుల ఇంట దావత్‌కు వచ్చిన

మిగతా.. 2లో



# రాష్ట్ర గీతం సిద్ధం

- రాష్ట్ర గీతం నిడివి 2:30 నిమిషాలు..
- 'జయజయహే తెలంగాణ'కు తుదిరూపు
- మొత్తం 3 వెర్షన్లు సిద్ధం చేసిన కీరవాణి
- మూడింటినీ విన్న ముఖ్యమంత్రి రేవంత్
- సోనియా చేతులమీదుగా 2న విడుదల!
- నేడో, రేపో మళ్లీ సమీక్షించనున్న సీఎం
- 'పుస్తకావిష్కరణ'కు నేడు కేరళకు.. అక్కణ్నుంచి ఢిల్లీ వెళ్లి.. సోనియాను
- రాష్ట్ర దశాబ్ది వేడుకకు ఆహ్వానించే చాన్స్


హైదరాబాద్, మే 26 (నమస్తే ఉదయం): రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' నిడివి దాదాపు ఖరారైంది. ప్రభుత్వం సూత్రప్రాయంగా 2 నిమిషాల 30 సెకన్ల నిడివికి ఓకే చేసినట్లు తెలుస్తోంది. ఇందులో నాలుగు చరణాలు ఉండనున్నట్లు సమాచారం. రాష్ట్ర గీతంపై ముఖ్యమంత్రి

మిగతా.. 2లో

## జూన్ 1 నుంచి వారి గ్యాస్ కనెక్షన్లు రద్దు కానున్నాయా?

# అదనంగా రూ.300 చెల్లించాలా?

హైదరాబాద్,మే 26 (నమస్తే ఉదయం): ప్రస్తుత కాలంలో వంట గ్యాస్ లేని ఇల్లు అంటూ ఏదీ లేదు. ఎందుకంటే..పట్టణాలు మొదలుకుని మారుమూల పల్లెల వరకు అందరూ..ఈ గ్యాస్ ను వినియోగిస్తుంటారు.ముఖ?్యంగా మహిళలైతే పొద్దున్న లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ఈ వంట గ్యాస్ మీదే ఇంటిల్లపాదికి రకరకాల వంటలు చేస్తుంటారు.ఇదిలా ఉంటే..గత కొంతకాలంగా ఈ గ్యాస్ కనెక్షన్‌కు ఉన్నవారికి కేవైసీ చేసుకోవాలని,గడువు తేదీలో చేయించుకోక పోతే గ్యాస్ కనెక్షన్ రద్దు అవుతుందనే సమాచారం వినిపిస్తోంది.ఈ సమయంలోనే తాజాగా ఈ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు ముఖ్య సమాచారం అందింది.అయితే కచ్చితంగా ఈ విషయాలను తెలుసుకోవడం మంచింది.గత కొంతకాలంగా గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి కేవైసీ చేసుకోవాలని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఇండేన్,హెచ్‌పీ,భారత్ గ్యాస్ ఇలా పలు ఇంధన కంపెనీలు ఇప్పటికే కస్టమర్లకు సందేశాల్ని పంపిస్తున్నాయి. అంతేకాకుండా..వీలైనంత త్వరగా కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని స్పష్టం చేస్తున్నాయి. అలాగే కేవైసీ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కూడా ఎప్పటి నుంచో చెబుతూనే ఉంది.దీనికి సంబంధించి పెట్రోలియం మంత్రిత్వ శాఖ గతంలోనే నోటిఫికేషన్ జారీ చేసింది.కానీ,ఇప్పటి వరకు కేవైసీ చేసుకోని వారుంటే..ఇప్పుడు ఆందోళన చెందల్సిన అవసరం లేదు.ఎందుకంటే..ఈ కేవైసీ పూర్తి చేయడానికి మే 31లాస్ట్ డేట్ అని ఎప్పటినుంచో రిపోర్ట్స్ వస్తున్నా అందులో ఎంత మాత్రం వాస్తవం లేదని తెలుస్తోంది.ఇక ప్రస్తుతానికి ఈ గ్యాస్ సిలిండర్ ఇకేవైసీ కోసం వస్తున్నా వార్తలపై ఎలాంటి గడువు లేదని నివేదికలు పేర్కొంటున్నాయి.అలాగే సిలిండర్ కస్టమర్ల ఇళ్లకు గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసే సమయంలో.. డెలివరీ సిబ్బందే ఇకేవైసీ పూర్తి చేస్తారట.ముఖ్యంగా అందుకు ఆధార్‌ను ధ్రువీకరించుకొని బయోమెట్రిక్ తీసుకుంటారు.ఆయిల్ మార్కెటింగ్



కంపెనీల ప్రకారం..ఎల్పిజి కనెక్షన్‌తో ఆధార్ లింక్ చేసుకునేందుకు ఎలాంటి రుసుములు ఉండవు.అంతేకాకుండా..ఇండియన్ ఆయిల్ యాప్ డౌన్‌లోన్ చేస్తే చాలు..ఇకేవైసీ ఈజీగా పూర్తి చేయొచ్చు.అయితే ఇండేన్ గ్యాస్ కలిగిన వారు ఈ సదుపాయం పొందొచ్చు.అందుకోసం సంబంధిత గ్యాస్ డీలర్ దగ్గరకు వెళ్లి ఎల్‌పీజీ సిలిండర్ కోసం ఇకేవైసీ పూర్తి చేసుకోవచ్చు.ముఖ్యంగా దీని కోసం ఒక ఫారం పూర్తి చేయాల్సి ఉంటుంది.అక్కడ మీ పేరు,కస్టమర్ నంబర్ ఇవ్వాలి.దీనితో పాటు భర్త లేదా తండ్రి పేరు ఇవ్వాలి.అడ్రస్ ప్రూఫ్ అందించాల్సి ఉంటుంది.ఆధార్ లేదా ఇతర డాక్యుమెంట్లు కూడా చిరునామా పత్రాలుగా సమర్పించొచ్చు. అయితే కేవైసీ ఇస్తే కస్టమర్ సమాచారం మొత్తం ప్రభుత్వం దగ్గర ఉంటుంది.దీని వలన నకిలీ నకిలీ కనెక్షన్లు ఉంటే బయటపడతాయి. అప్పుడు బ్లాక్ మార్కెట్ తగ్గుతుంది.దీంతో ప్రభుత్వానికి బెనిఫిట్ ఉంటుంది.మరోవైపు నిరుపేదలకు సరైన సమయంలో గ్యాస్ సిలిండర్లు అందుతాయి.ప్రస్తుతం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద అర్హులైన వారికి రూ.300 సబ్సిడీ అందిస్తుంది కేంద్రం.అందుకోసం కేవైసీ చేసుకోవాలి.దీనికి డెడ్‌లైన్ అంటూ ఏం లేదు కానీ కేవైసీ చేసుకోవడం ఉత్తమం.అలా చేయకపోతే కేంద్రం నిర్ణయం తీసుకుంటే ఈ సబ్సిడీ రాకపోవచ్చు.



## రైతులకు చట్టబద్ధంగా

# మద్దతు ధర

- దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 లక్షల ఉద్యోగ ఖాళీలు
- మోడీ , అమిత్ షా ఆందోళనలో ఉన్నారు
- పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఫరీద్‌కోట్,(నమస్తే ఉదయం): ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చట్టబద్ధంగా రైతులకు కనీస మద్దతు ధరను అందిస్తాం, రైతుల కష్టానికి తగిన ఫలితం రాబోయే రోజుల్లో దక్కనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని మొగ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భట్టి విక్రమార్క పలు సమావేశంలో ప్రసంగించారు.

దేశంలో వరి, పత్తి, చెరకు రైతులకు మద్దతు ధర లభించడం లేదు నరేంద్ర మోడీ నల్ల చట్టాలు తెచ్చి వారి ధనాన్ని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారు అని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగులకు అప్రెంటిషిప్ హక్కు కల్పిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తామన్నారు. దేశంలోని పట్టభద్రులు, డిప్లమా చేసిన వారందరికీ ఈ హక్కు ఇవ్వబోతున్నామన్నారు. దేశంలోని పబ్లిక్ ప్రైవేటు సెక్టార్లలో

మిగతా.. 2లో

# నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక


- ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి.. జూన్ 5న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్, మే 26 (నమస్తే ఉదయం): ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. సోమవారం జరిగే పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ తరఫున గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేషరెడ్డి సహా 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మూడు జిల్లాల పరిధిలోని మొత్తం



4,63,839 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 2,88,189, మహిళలు 1,75,645 మంది.

మిగతా.. 2లో




## కాటేదాన్ శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

రాజేంద్రనగర్, మే26(నమస్తే ఉదయం) : కాటేదాన్‌లోని శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ సాలాగ్రామ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 7వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం ప్రారంభమైనాయి. ఆరాధన, సేవా కాలము, గోష్టి, బాల భోగం, ఉత్సవారంభ స్వపనం, ఉత్సవానుజ్ఞలాంటి పూజా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతిరోజు ఉదయం, సాయంకాలం పూజా కార్యక్రమాలు ఉంటాయని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు . ఈనెల 31వ తేదీ వరకు వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గణనాథుని సేవ చేయడం మహాభాగ్యం

### గణనాథునికి దాదాపు 45 తులాల వెండి చెవి తొడుగులు

షాద్ నగర్,మే26(నమస్తే ఉదయం): శ్రీ శివమాతి గీతా మందిరం షాద్‌నగర్ ఆలయ ప్రాంగణంలో గల వినాయక దేవాలయంలో వెలసిన గణనాథునికి దాదాపు 45 తులాలతో చేయించిన వెండి చెవి తొడుగులను షాద్ నగర్ పట్టణానికి చెందిన గార్లపాటి రాధిక నవీన్ కుమార్ దంపతులు ఆలయ కమిటీకి అందించారు.వాసవి క్లబ్ షాద్ నగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ నవీన్ కుమార్ దంపతులు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, సభ్యులు రేటి కల్ నందీశ్వర్, కృష్ణయ్యకు కలిసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు సంతోష్ బృందం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వెండి చెవి తొడుగులను గణనాథుడికి అలంకరించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి వెంకటరమణ ప్రధాన కార్యదర్శి ఎంవీ ఎస్ సురేష్,క్లబ్ డిస్టిక్ ఆఫీసర్స్ పాలాది వెంకటరమణ,రాజేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎంసాని శ్రీనివాస్,పెంద్యాల జగదీశ్వర్,ఉప్పల శ్రీనివాస్,తాటి విజయ్ కుమార్,దేవాలయం మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




స్వామివారికి వెండి ఆభరణాలు అందజేస్తున్న భక్తుడు

# మేడిగడ్డలో షీట్‌పైల్స్ పనులు షురూ

- బ్లాక్-7కు దిగువన సీసీ బ్లాక్‌ల తొలగింపు
- కొనసాగుతున్న గేట్ల తొలగింపు పనులు

మహదేవపూర్, మే 26, (నమస్తే ఉదయం): మేడిగడ్డ బ్యారేజీలో కుంగుబాటుకు గురైన బ్లాక్-7కు దిగువన షీట్‌ఫైల్స్ ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభమయ్యాయి. ఇందుకోసం బ్లాక్-7కు దిగువన ఉన్న ఒక వరుస సీసీ బ్లాకలను తొలగించడంతో పాటు వరద ఉధృతికి చెల్లాచెదురైన సీసీ బ్లాకలను తిరిగి అమరుస్తున్నారు. వానాకాలం వరదలు తగ్గేంత వరకు గేట్లు తెరిచే ఉంచనుండటంతో బ్యారేజీ కింద ఉన్న బుంగల ద్వారా ఇసుక జారకుండా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం పిల్లర్ల కింద ఉన్న అగాధాన్ని పూడ్చేయనున్నప్పటికీ కొత్తగా బుంగలు ఏర్పడితే పిల్లర్ల కింద ఉన్న ఇసుక జారకుండా షీట్‌ఫైల్ ఉపయోగపడ నున్నట్లు ఓ అధికారి వివరించారు.

దీంతోపాటు బ్లాక్-7లో ఉన్న 11గేట్లల్లో ఇప్పటికే 4గేట్లను ఎత్తిన అధికారులు 20, 21పిల్లర్ల మధ్యనున్న గేటును తొలగించే పనులు కొనసాగుతున్నాయి. మరోవైపు... బ్లాక్-7 కింద ఏర్పడిన అగాధాన్ని పూడ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా బ్లాక్-7లోని 19,20,21 పిల్లర్ల కింద ఉన్న బుంగలను ఇసుక, సిమెంట్ గ్రౌటింగ్ పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ఇసుక, సిమెంట్‌తో పాటు కావాల్సిన యంత్రాలు, సామగ్రిని ఏర్పాటు చేస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో పిల్లర్ల కింద గ్రౌటింగ్ పనులను ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఓ అధికారి చెప్పారు.



# రాజకీయాల కన్నా సినిమా రంగం ఎంతో మేలని

**రాజకీయంపై వెగటు పుట్టింది ..**
**సినిమాలపై మోజు పుట్టింది**
**ప్రముఖ టాలీవుడ్ నిర్మాత**
**"బండ్ల గణేష్" సంచలన వ్యాఖ్యలు**
**మొగిలిగిద్ద హైస్కూల్‌లో**
**పూర్వ విద్యార్థుల సమ్మేళనం**
**చిన్ననాటి స్నేహితులతో బండ్ల గణేష్ కాలక్షేపం**
**మొగిలిగిద్ద పాఠశాల వల్లే సినిమాల్లో చేరా**
**యాదృచ్ఛికంగా మొలిగిద్ద పాఠశాలలోనే**
**రాజకీయాలపై వెగటు పుట్టింది**
**"1986 ఎస్సెస్సి బ్యాచ్" విద్యార్థుల ఆనంద హేళ**
**దాసరి నారాయణరావు, రాఘవేంద్రరావు లాంటి**
**దిగ్గజ దర్శకుల కుమారులే రోడ్లపై**
**తిరుగుతున్నారంటూ వేదాంతం**

షాద్ నగర్,మే26(నమస్తే ఉదయం):
మొగిలిగిద్ద పాఠశాల ఎందరికో గొప్ప జీవితాలను ప్రసాదించింది.నాకు కూడా ఇదే పాఠశాల ఎంతో గొప్ప జీవితాన్ని ఇచ్చింది..టాలీవుడ్ రంగంలో నాకు ఒక గొప్ప గుర్తింపు ఉంది.ఇదంతా ఈ ప్రాంతం చలువే..ఆనాడు నాకు సినిమాలపై మోజు పుట్టింది ఇక్కడే,ఈనాడు రాజకీయాలపై వెగటు పుట్టింది కూడా ఇక్కడే అంటూ ప్రముఖ సినీ నిర్మాత "బండ్ల గణేష్" సంచలన వ్యాఖ్యలు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో ఆదివారం జరిగిన 1986 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి ప్రముఖ టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తన చిన్ననాటి స్నేహితులతో కాలక్షేపం చేశారు.చిన్ననాటి మధురమైన జ్ఞాపకాలను తలుచుకొని స్నేహితులందరూ కలిసిమెలిసి ఉన్నారు.ఈ సందర్భంగా తన మిత్రులను ఉద్దేశించి బండ్ల గణేష్ తన అభిప్రాయాలను ఎంతో చక్కగా పంచుకున్నారు. 1986వ సంవత్సరంలో పదో తరగతి ఇక్కడ చదువుకున్నానని బండ్ల గణేష్ స్పష్టం చేశారు.8,9,10 తరగతులను ఇక్కడే అభ్యసించానని చెప్పారు.చివరగా పరీక్షల సమయంలో మాత్రం సర్దార్ నగర్ లో పరీక్షలు రాసినట్టు గుర్తు చేశారు.ఈ పాఠశాల తనకు ఎంతో గొప్పగా జీవితాన్ని ఇచ్చిందని బండ్ల గణేష్ పేర్కొన్నారు.సినిమా మోజుకు బీజం పడింది ఇక్కడే అని,ఇప్పుడు యాదృచ్ఛికంగా రాజకీయాలపై కూడా వెగటు పుట్టేందుకు కూడా ఇక్కడే కారణం అయిందని బండ్ల గణేష్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఆ ఆటోగ్రాఫ్ చూసే.. సినిమాల్లో చేరా ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థి కృష్ణ, మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.డి ఖాదర్ గోరి సినిమా ఓ హీరోతో పాటు దర్శకుడి ఆటోగ్రాఫ్ తనకు చూపించడం ఎంతో ఆకర్షించిందని ఆరోజే తాను సినిమా ఇండస్ట్రీలో వెళ్లడానికి దృక్పథం ఏర్పడిందని బండ్ల గణేష్ తన స్నేహితులతో చెప్పుకొచ్చారు.ఆ ఆటోగ్రాఫ్ చూసాకే తాను కూడా సినిమా ఇండస్ట్రీలో చేరాలన్న ఆకాంక్ష బలంగా ఉండేదని అందులో భాగంగానే సినిమా రంగాన్ని ఎంచుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈరోజు టాలీవుడ్ ప్రముఖ నిర్మాతగా సాధించిన విజయం తనకు ఎంతో మరొకటి లేదని అన్నారు.ఒకనాడు ఇదే పాఠశాలలో తనకు సినిమా అంటే మోజు పుట్టడానికి కారణమైందని ఇప్పుడు సినీ కళామతల్లికి సేవ చేసుకునేందుకు స్టూడియో నిర్మించడం లాంటి ఆలోచనకు కూడా ఇక్కడ గట్టి బీజం పడిందని బండ్ల గణేష్ చెప్పారు.జీవితంలో అందరికీ ఏదో ఒక రోజు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దాసరి నారాయణరావు,రాఘవేంద్రరావు లాంటి దిగ్గజ దర్శకుల కుమారులే రోడ్లపై తిరుగుతున్నారని భవిష్యత్తులో అదృష్టం ఎప్పుడు ఎవరిని ఎలా వస్తుందో తెలియదంటూ బండ్ల గణేష్ వేదాంతం వల్లించారు. చిన్ననాటి మిత్రులు అద్భుతం.. మొగిలిగిద్ద పాఠశాలలో తనతో పాటు మూడు సంవత్సరాలు కలిసి చదువుకున్న విద్యార్థులు ఎంతోమందిని కలుసుకోవడం ఆనందంగా ఉందని బండ్ల గణేష్ అన్నారు.అన్ని వర్గాల వారు తన మిత్రులు ఉన్నందుకు ఎంతో గర్వపడుతున్నానని బండ్ల




పూర్వ విద్యార్థులతో సినీ నటులు బండ్ల గణేష్

సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. దీనికి ఒక రకంగా ఎం.డి ఖాదర్ గోరి స్ఫూర్తి అని తన మనసులోని మాటను ఎలాంటి అభ్యంతరం లేకుండా చెప్పారు. త్వరలోనే స్టూడియో నిర్మిస్తా.. ఈ పాఠశాల ద్వారా ఎంతో నేర్చుకున్నానని ఇక్కడే తన జీవితానికి ఓ పునాది ఏర్పడిందని నిర్మాత బండ్ల గణేష్ స్పష్టం చేశారు.తన జీవితంలో మొత్తంగా సినిమాల్లో రాణించడం కన్నా గొప్ప విషయం మరొకటి లేదని బండ్ల గణేష్ అన్నారు.రాజకీయాలపై వెగటు పుట్టిందని, రాజకీయాలంటే కంపరం కూడుతున్నాయని బండ్ల గణేష్ అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో గొప్ప పేరు ప్రతిష్టలు తనను ఒక రారాజుగా నిలబెట్టింది సినిమా ఇండస్ట్రీ అని అందుకే కళామా తల్లికి సేవ చేసుకునేందుకు ఒక స్టూడియోను త్వరలోనే నిర్మించబోతున్నట్లు బండ్ల గణేష్ తన స్నేహితుల మధ్య ప్రకటించారు. రాజకీయాల కన్నా సినిమాలు ఎంతో మేలని సినిమా ద్వారా ఎంతో గ్లామర్ సంపాదించామని దానిని మించింది గణేష్ చెప్పుకొచ్చారు.చిన్ననాటి మిత్రులతో సరదాగా గడపడం జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనని ఎల్లప్పుడూ ఎవరికి ఏ సహాయం కావాలన్నా తాను ముందు ఉంటానని బండ్ల గణేష్ స్పష్టం చేశారు.మొగిలిగిద్ద మండలంపై మీడియా అడిగిన ప్రశ్నలను ఆయన దాటివేశారు.తనకు రాజకీయాలు తెలవని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అని తాను కోరుకునే వాడినని బండ్ల గణేష్ అన్నారు.చిన్ననాటి మిత్రులు ఫనికుమార్, జమీల్, డాక్టర్ రవీందర్ రెడ్డి తదితరులు ఎంతోమందితో కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు డాక్టర్ రవీందర్ రెడ్డి ఫణికుమార్ మల్లెల శ్రీనివాస్ రహమాత్,స్టార్ ట్రాన్స్ పోర్ట్ జమీల్, మాజీ ఎంపీటీసీ లింగం, ర్యకల మల్లేశ్, పుల్లయ్య, హోంగార్డు రామస్వామి, వెంకటేష్ గౌడ్, ఫైమున్నిసా, ధనలక్ష్మి, శోభ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాసర పుణ్యక్షేత్రం ఈవో విజయరామరావుకు వీణను అందజేస్తున్న డాక్టర్ సాయిచరణ్ రెడ్డి

## బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారికి
# వీణ సమర్పణ

**అమ్మవారికి వీణ సమర్పించిన దాత డాక్టర్ సాయి చరణ్ రెడ్డి**

బాసర, మే26(నమస్తే ఉదయం):
ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనిత రెడ్డి దంపతులు వారి కుమారుడు ఎం సాయి చరణ్ రెడ్డితో కలిసి జ్ఞాన సరస్వతి అమ్మవారికి వీణను ఆలయ ఈవో విజయ రామారావుకు ఆదివారం అందజేశారు. డాక్టర్ సాయి చరణ్ రెడ్డి వైద్య పీజీలో సీటు సాధించిన సందర్భంగా తన మొదటి ఉపకార వేతనాన్ని బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారికి అందజేస్తానని మొక్కుకున్నారు. డాక్టర్ సాయి చరణ్ రెడ్డి వైద్య పీజీలో మొదటి సంవత్సరం అభ్యసిస్తున్నారు.
బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారికి వీణ (20వేలు విలువ), అమ్మవారికి వెండి ముఖము, ముక్కుపుడక, పాదాలు (9వేల విలువ), 11 వేల నగదును ఆలయ ఈవో విజయ రామారావు ఆధ్వర్యంలో వీణ సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాసర పుణ్యక్షేత్రం పిఆర్వో విలాస్ రావు, పూజారులు పాల్గొన్నారు.



హిమాచల్ అమీర్పూర్లో బిజెపి అభ్యర్థి అనురాగ్ ఠాకూర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి



హిమాచల్ ప్రదేశ్ మాజీ సీఎం, బిజెపి ఎంపీ అభ్యర్థి అనురాగ్ ఠాగూర్ తండ్రి ప్రేమ్ కుమార్‌ను సన్మానిస్తున్న బొక్క బాల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి

## మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వైపు
# హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజల మొగ్గు

**బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి**

రాజేంద్రనగర్, మే 26(నమస్తే ఉదయం):
మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని హిమాచల్ ప్రదేశ్ లో ప్రజలు కోరుకుంటున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం హిమాచల్ ప్రదేశ్ మాజీ సీఎం ప్రేమ్ కుమార్ దుమాల్ తో బొక్క బాల్ రెడ్డి , మహిపాల్ రెడ్డి లు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. అమీర్పూర్ లో బిజెపి పూర్వ కార్యకర్తల సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రేమ్ కుమార్ దుమాల్, కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ అమీర్పూర్ ఎన్నికల భాగంగా బిజెపి పూర్వ కార్యకర్తలని పేరుపేరునా పలకరిస్తూ ఎన్నో సంవత్సరాల నుంచి బిజెపికి సేవ చేస్తున్నారు. మీరు మీ కుటుంబ సభ్యులందరూ బిజెపి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు.

మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకులు రంజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.



# అన్ని దానాల్లోకి అన్నదానం ఎంతో గొప్పది : ధరణి మాత

శంషాబాద్, మే 26( నమస్తే ఉదయం):
అన్ని దానాలలోకి అన్నదానం ఎంతో గొప్పదని అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని శ్రీ ధర్మగిరి దేవాలయ ఫౌండర్ చైర్మన్ ధరణి మాత. ట్రస్ట్ శివ సాయి దత్తు పేర్కొన్నారు. శంషాబాద్‌లోని శ్రీ ధర్మ సాయి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి ఆదివారము. గురువారం అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భూమి మీద అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని సూచించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు. కడుపునిండా భోజనం పెట్టడం మహా అదృష్టంగా భావించాలని ఈ బృహత్ కార్యంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. అన్న ప్రసాదం స్వీకరించిన వారి నిండు మనసుతో దీవెనలు తీసుకోవాలని తెలిపారు.






విజేతలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## కీ.శే. చిన్న చిన్నోళ్ల జంగమ్మ
# జ్ఞాపకార్థంగా క్రికెట్ మ్యాచ్

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా**
**బీపీఎల్ 7 టోర్నమెంట్స్..**
**టోర్నమెంట్‌లో విజేతగా బూర్గుల టీమ్.**
**విజేతలకు బహుమతులు అందజేసిన**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్, మే 26(నమస్తే ఉదయం):
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో మే 1న ఉమ్మడి మహబూబు నగర్ జిల్లా బీపీఎల్ 7 టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగింది.గత 26 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈటోర్నమెంట్స్‌లో బూర్గుల క్రికెట్ టీం విజేతగా నిలువగా విజేతలకు బహుమతులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు.టోర్నమెంట్ నిర్వాహకులు క్రికెట్‌లో మొత్తం 54 పాల్గొనగ టోర్నమెంట్లు అన్ని రౌండ్లలో జట్లు ఉత్తమమైన ప్రదర్శన చూపి ఫైనల్‌కు చేరుకున బూర్గుల తిరుమలగిరి టీం లు ఫైనల్ కీ చేరుకున్నాయి. ఫైనల్ తలపడిన ఇరుజట్లు బూర్గుల, తిరుమలగిరి ఉత్తమమైన ప్రదర్శన చూపడంతో మొదటి బహుమతి 80వేలు బూర్గుల టీం, రెండవ బహుమతి తిరుమలగిరి 40,000/-విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... క్రీడాకారులు ఎంతగానో ప్రోత్సహించి టోర్నమెంట్ నిర్వహించిన మాజీ సర్పంచ్ చిన్నచిన్నోళ్ల అరుణ శివ కుమార్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెంపొందుతుందని, అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి,గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి,మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింలు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చట్టబద్ధంగా మద్దతు ధర

**మొదటిపేజీ తరువాయి..**

సుమారు 30 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి.
ఆగస్టు 15 లోపు ఈ ఉద్యోగాలను ఇండియా కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుంది, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలో ఆసుపత్రుల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం అన్నారు. ఒక ఏడాది కాలం పక్కగా తొలి ఉద్యోగం లభిస్తుంది. ఉచిత శిక్షణ అందుతుందన్నారు. కోట్లాదిమంది నిరుద్యోగులకు ఏడాదికి లక్ష రూపాయల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు.
నెలకు రూ.8500 వేస్తాం, ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు లభిస్తున్న రోజువారి కూలీలు రూ. 250 నుంచి రూ. 400 కు పెంచుతాం, ఆశ అంగన్వాడి మహిళల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వివరించారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ 25 మందికి సంబంధించిన రూ. 16 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారు. ఆ విధంగా ఆయన 24 ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు సరిపడా డబ్బులను వారికి ఇచ్చారు అని తెలిపారు.
బిజెపి ప్రభుత్వం 25 మందిని కుబేరుని చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాదిమంది దేశ ప్రజల్ని లక్షాధికారులని చేస్తుందని భరోసా ఇచ్చారు.
మోడీ, అమిత్ షా ఆందోళనలో ఉన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయమని మోడీ అడగడం లేదు. మటన్, మందిర్, మంగళసూత్రం, మైనార్టీతోలాంటి అంశాలనే ప్రధాని మాట్లాడు తున్నారు. కాంగ్రెస్‌ను చూసి బిజెపి భయపడుతుంది, అందుకే కాంగ్రెస్ నేతల్ని టార్గెట్ చేసి మోడీ విమర్శలు చేస్తున్నారని తెలిపారు.
ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల్లో ఎస్సీ, ఎస్టీలు ఎందరో చెప్పడం లేదు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్ ప్రకారం పోస్టులు ఇస్తాం. మహిళలకు 50 శాతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తాం అన్నారు.

# నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక

**మొదటిపేజీ తరువాయి..**

ఉమ్మడి జిల్లాలవారీగా చూస్తే వరంగల్‌లో 1,73,413 మంది (పురుషులు 1,08,349, మహిళలు 65,063), నల్లగొండలో 1,66,448 మంది (పురుషులు 1,06,574, మహిళలు 59,874), ఖమ్మంలో 1,23,985 మంది (పురుషులు 73,266, మహిళలు 50,715) ఓటర్లున్నారు. 605 పోలింగ్ స్టేషన్లలో మూడు వేలమందికి పైగా అధికారుల, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 118 కేంద్రాలుండగా అత్యల్పంగా సిద్దిపేట జిల్లాలో 5 బూత్‌లలో పోలింగ్ జరగనుంది. జూన్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# రాష్ట్ర గీతం సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి.. సంగీత దర్శకుడు కీరవాణితో ఆదివారం ఆయన స్టూడియోలో భేటి అయ్యారు. గేయానికి సంబంధించి మూడు వెర్షన్లను కీరవాణి సిద్ధంచేసి రేవంత్‌కు వినిపించారు. వాటిలో 2.30 నిమిషాల నిడివి ఉండే గీతాన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో పాడుకోవడానికి ఖరారు చేసినట్టు సమాచారం. అలాగే.. కవి అందెశ్రీ రాసిన మొత్తం గేయాన్ని 13 నిమిషాల నిడివితో రికార్డు చేసినట్లు సమాచారం. 3.30 నిమిషాలపాటు ఉండే మరో వెర్షన్‌ను కూడా రికార్డు చేసినట్లు తెలుస్తోంది.

ఈ మూడింటిని రేవంత్ రెడ్డి పూర్తిగా విని, కొన్ని మార్పులు, చేర్పులు సూచించినట్లు సమాచారం. సోమ, మంగళవారాల్లో మరోమారు దీనిపై సీఎం రేవంత్ సమీక్షించనున్నట్లు ప్రభుత్వవర్గాలు తెలిపాయి. ఖరారైన వాటిని జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రానున్న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చేతులమీదగా రాష్ట్ర గీతాన్ని విడుదల చేయించే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. కాగా.. సీఎంతోపాటు కీరవాణిని కలిసినవారిలో కవి అందెశ్రీ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అయోధ్యరెడ్డి, సీనియర్ నేత అద్దంకి దయాకర్ ఉన్నారు. ఇక.. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ కేరళ స్టేట్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ అలీ షిహాబ్ తంగల్ రచించిన 'ద మెసేజ్ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం రేవంత్ సోమవారం కేరళకు వెళ్లనున్నారు. అనంతరం.. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని స్వయంగా ఆహ్వానించేందుకు ఆయన అక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# గాలి వాన బీభత్సం!

**మొదటిపేజీ తరువాయి..**

ఇద్దరిని మృత్యువు వెంటా డింది. సిద్దిపేట జిల్లా తూప్రాన్ మండలం గణపురం గ్రామానికి చెందిన గంగ గౌరీశంకర్ (30), చంద్రాయణగుట్ట వాసి భాగ్య(40) ములుగు మండలం క్షీరాసాగర్‌లోని చుట్టాల వద్దకు వచ్చారు. వారి పొలం వద్దకు వెళ్తుండగా వర్షం మొదలైంది. దీంతో పక్కనే ఉన్న పాత కోళ్లఫారం వద్దకు చేరుకున్నారు. ఈదురుగాలులకు గోడ కూలడంతో గౌరీశంకర్, భాగ్య అక్కడి కక్కడే మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి.

### హైదరాబాద్‌లో 40-50 కి.మీ. వేగంతో గాలులు

హైదరాబాద్ శివారు హయత్‌నగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో 20 నిమిషాల పాటు 40-50 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురుగాలులకు పెద్ద సంఖ్యలో భారీ వృక్షాలు నేలకూలాయి. ఓ దశలో మనిషి కొట్టుకుపోతారా? అనేంత వేగంతో గాలి వీచింది. గంటలపాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వర్షం పది నిముషాలే పడింది. కానీ బలంగా వీచిన ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. వనస్థలిపురం గణేష్ ఆలయం రోడ్డులో భారీ చెట్టు పడడంతో వాహనాల రాకపోకలు గంటకుపైగా నిలిచి పోయాయి. కార్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఇళ్లపై రేకులు కొట్టుకుపోయాయి. హయత్‌నగర్-1 డిపోలో భారీ వృక్షం పడడంతో బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది. డ్రైవర్ల రెస్ట్‌రూంల పై కప్పు రేకులు విరిగిపోయాయి. డిపోలో సైతం భారీ వృక్షం కూలి డిపో ప్రహరీ గోడ ధ్వంసమైంది. రాయదుర్గం, గచ్చిబౌలి, టీఎన్‌జీవో కాలనీ, గౌరవెలి ప్రాంతాల్లో ఈదురుగాలుల తీవ్రతకు స్థానికులు భయాందోళనకు గురయ్యారు. తీగలపై చెట్లు పడడంతో విద్యుత్ స్తంభాలు విరిగి పోయాయి. 3-4 గంటల పాటు సరఫరా నిలిచిపోయింది. నగరంలో మధ్యాహ్నం 3 గంటలకు పలు ప్రాంతాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండగా మరికొన్నిచోట్ల వర్షం కురవడం గమనార్హం. గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, ఖాజాగూడ, రాయదుర్గం, కొత్తగూడ, కొండాపూర్, లింగంపల్లి, తారానగర్, మియాపూర్, చందానగర్‌లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఐకియా, బయో డైవర్సిటీ, కొండాపూర్ సర్కిల్, గచ్చిబౌలి ఔటర్ సర్కిల్ తదితరచోట్ల, ట్రాఫిక్ స్తంభించింది..






# జూ జంతు కళకు జనం కళ తోడైంది.


- ఆదివారం ఒక్క రోజే 32 వేల మంది జంతు ప్రదర్శనశాల సందర్శన
- ఆకట్టుకున్న నిషాచర,రాత్రించర జీవులు
- జిరాఫి మొదలు సింహం వరకు
- రమ్మని పిలిచిన పెద్ద పులులు
- ఈ ఏడాది గరిష్ట సందర్శకుల సంఖ్యగా నమోదు..
- సిబ్బంది పనితీరు బేషూ అన్న ఇంచార్జి డైరెక్టర్, క్యూరేటర్ సునీల్ ఎస్. హిరెమంత్















హైదరాబాద్,మే 26(నమస్తే ఉదయం):

జూపార్కులో జంతు కళకు జనం కళ తోడైంది.కిక్కరిసిన సందర్శకులతో కిటకిటలాడింది. ఇటీవలీ కాలం వరకు దంచికొట్టిన ఎండలు తగ్గడం, వేసవి సెలవులు ముగుస్తుండడంతో పాటు వారాంతపు సెలవు కలసి రావాడంతో ప్రజలు కుటుంబ సమేతంగా వైల్డ్ లైఫ్ విజ్ఞానాన్ని సమూపార్జించుకోవడానికి కేటాయించారని చెప్పాల్సిందే.నగర వాసులతో పాటు చుట్టుప్రక్కల జిల్లాలకు చెందిన జనం వన్యప్రాణులను తిలకించేందుకు క్యూ కట్టారు.దాంతో ఈ వేసవిలో ఆదివారం 30361 మంది జూపార్కును తిలకించగా,ఈ ఏడాది సందర్శకుల గరిష్ట సంఖ్య నమోదైంది.

ఆకట్టుకున్న నిషాచర,రాత్రించర జీవులు..జూపార్కుకు తరలి వచ్చిన సందర్శకులను వన్యప్రాణులు తమదైన శైలిలో ఆకర్శించాయి.ముందుగా రాత్రించరజీవుల ప్రదర్శన శాలలోని నిషాచరాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాటేల్ ముళ్ళ పంది,దేవాంగపల్లి,జంగిల్ క్యాట్,గబ్బిలాలు,గుడ్లగూబలు అబ్బురపరిచాయి. ఇటీవల పూర్తిస్థాయిలో గ్లాస్ కేజులను అందుబాటులోకి తీసుకురావడంతో మరింత దగ్గరగా నిషాచారాలను సందర్శకులు తిలకించడం కనిపించింది.అక్కడి నుంచి నాలుగు అడుగులుముందుకు వేసిన సందర్శకులను సరీసృపాల జగత్తు గగ్గురోపోచినట్లు చేసింది.అనకొండను పోలిన భారీ కొండచిలువలు,పాముల జాతిలో రారాజు కింగ్ కోబ్రా(నాగరాజు),తాచు పాములు,కట్లపాము,రక్త పింజరలాంటి విషపూరిత పాములతోపాటు జేర్రిపోతు,పసిరిక పాము,స్యాండ్ బ్వా, నీరు కట్టి పాములు తదితర రకాల సరీసృపాలను ఆసక్తిగా సందర్శకులు తిలకించారు.అక్కడి నుంచి బయటకు వచ్చిన సందర్శకులను స్టార్ టార్టాయిస్,టార్టాయిస్,ఉడుము,గ్రీన్ ఇగ్వాన,ఊసరవెల్లి తదితర రాకల ప్రాకెడీ ప్రాణులు ఔరా అనిపించాయి.ఇక క్రోకడైల్ జోన్లో మగ్గర్,సాల్ట్వటర్,మంచినీటి క్రోకడైలు సందర్శకులు ఆసక్తిగా వీక్షించారు.జిరాఫి మొదలు సింహం వరకు..క్రోకడైల్ జోన్ నుంచి ముందుకు వెళ్లిన సందర్శకులకు శిలాజ మ్యూజియం స్వాగతించింది.అక్కడ డైనోసారస్,ఇతర శిలాజాలను తలకించిన సందర్శకులు కొద్దిగా ముందుకు వెళ్లగానే డబ్బాల చర్మాకృతితో పొడవాటి మెడకలిగిన ప్రపంచంలో అత్యధికంగా సందర్శకులను ఆకట్టుకునే జిరాఫీని చూసిన పిల్లలు కేరింతలు కొట్టారు.ఆ ఎదురుగా నిల్గాజ్లు,సాంబార్ జింకలు, కొండ గోర్రెలు,కృష్ణ జింకలు,శ్వేతవర్ణ కృష్ణ జింకలను తిలకిస్తు,విహాగ వీక్షణకు సందర్శకులు మొగ్గు చూపడడం కనిపించింది.అనంతరం అడవికి రారాజు సింహం గాండ్రింపులు విన్న జనం అటుగా వెళ్లారు.

వారి ఆ దారిలో సింహానికంటే ముందు ఎలుగుబంట్లు,సరాస్ క్రేన్,నిప్పుకోడి,రియా,ఈము పెద్ద పక్షులు కనిపించాయి.అలాగే రక్షణ కవచాల్లాంటి శరీరాకృతి కలిగిన అరుదైన ఖడ్గమృగం,భారీ ఖాయం కలిగిన నీటిగుర్రం కదలికలు తిలకిస్తూ సింహం మోట్ ఏరియాకు సందర్భులు చేరుకున్నారు.ఇక్కడ అక్కడి భారత సంతతికి చెందిన సింహాలతో పాటు ఆఫ్రికన్ లయన్స్ ప్రత్యేకంగా సందర్శకులను ఆకట్టుకున్నాయని చెప్పాల్సిందే.రామ్మని పిలిచిన పెద్ద పులులు..సింహాల మోట్ ఏరియాలో ఉన్న సందర్శకులు ముందుగా సాగగా హైనా,ఉల్ఫ్ గుట్టనక్కలు,అడవి కుక్కలతో పాటు ఓపెన్ మైదాన్ స్వేచ్ఛగా విహరిస్తున్న జింకలు అబ్బురపరిచాయి.ఇక అక్కడి నుంచి ఏనుగుల ఆవాసం వద్దకు వెళ్లిన సందర్శకుల తిరుగు ప్రయాణంలో పెద్దపులు రారమ్మనట్లు ఆకట్టుకున్నాయనే చెప్పాలి.జలకాలాడుతు తెల్లపులులు,రాజసం ఉట్టిపడే రాయల్ బెంగాల్ ఎల్లో టైగర్లు సందర్శకును పెద్దపులి పెద్దపులే అనేలా చేశాయి.అనంతరం ఫిషింగ్ క్యాట్,అడవి పిల్లుల వంటి పెద్ద పిల్లులను తిలకిస్తూ సమీపంలోని వనర జాతి ఆవాసాల వైపు అడుగులు వేశార వన్యప్రాణి ప్రియులు.వివిధ రకాల కోతుల కుప్పిగంతులు ఆనందంగా తలకింస్తూ కోతి జాతిలో అతి చిన్నదైన క్యాపుచిన్ మంకీ ప్రత్యేక వారెవ్వా అనిపించింది సందర్శకులను.సిబ్బంది పనితీరు బేషూ..క్యూరేటర్ సునీల్ ఎస్.హిరెమంత్ ఆదివారం జూపార్కును 30 వేల పైచిలుకు మంది సందర్శకులు తిలకించడానికి వచ్చిన ఏలాంటి ఇబ్బుదులు తలెత్తకుండా అధికారులు,సిబ్బంది చేసిన పనితీరు పట్ల ఇంచార్జి డైరెక్టర్,క్యూరేటర్ సునీల్ ఎస్.హిరెమంత్ అభిందించారు.వేసవి సెలవులు ముగుస్తుండడంతోపాటు ఆదివారం కావడంతో సందర్శకుల సంఖ్య భాగా పెరుగుతుందని ముందుగానే గ్రహించిన కావలసిన అధనపు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.టికెట్ కౌంటర్ల సంఖ్య పెంచడంతో పాటు రక్షణ సిబ్బంది అప్రమత్తం చేసినట్లు తెలిపారు.వివిధ పాయింట్లతో సందర్శకులు ఇబ్బంది పడకుండా సిబ్బంది గైడ్ చేయించామన్నారు. మంచినీటిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన అధనపు సౌకర్యాల కల్పన అందుబాటులో ఉంచామన్నారు. అలాగే సఫారీ 3200 మందికి సందర్శకులు ప్రత్యేక వాహనాల్లో చుట్టి వచ్చారని, వారి సంఖ్య సాధారణ రోజులతో పోల్చితే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కవగా ఉండచ్చని తెలిపారు.



# ఐపీఎల్ ఛాంపియన్ నైట్‌రైడర్స్



విజృంభించిన బౌలర్లు

చెలరేగిన వెంకటేశ్

ఆఖరాటలో సన్‌రైజర్స్ సూపర్ ఫ్లాప్ షో

వన్‌సైడ్ రైడింగ్

ఐపీఎల్ ఫైనల్లో తేలిపోయిన హైదరాబాద్

బ్యాటింగ్‌లో 113 పరుగుల అత్యల్ప స్కోరు

బౌలింగ్ పేలవం.. అభిమానులకు నిరాశ

కోల్‌కతా చేతిలో 8 వికెట్ల తేడాతో చిత్తు


మూడోసారి టైటిల్ కొట్టిన నైట్ రైడర్స్

ఛాంపియన్‌కు- రూ. 20 కోట్లు

రన్నర్‌పనకు - రూ. 12.50 కోట్లు

మూడోస్థానం జట్టుకు - రూ. 7 కోట్లు

నాలుగోస్థానం జట్టుకు - రూ. 6.5 కోట్లు



**చెన్నై:**
లీగ్ దశలోనే కాదు.. ఫైనల్లోనూ కోల్‌కతా నైట్‌రైడర్స్ నుంచి అదే అత్యుత్తమ ప్రదర్శన. అటు పేసర్లు.. ఇటు స్పిన్నర్లు బంతితో కదం తొక్కడంతో ఐపీఎల్-17వ సీజన్‌లో శ్రేయాస్ సేన చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం పూర్తి ఏకపక్షంగా ముగిసిన తుదిపోరులో 8 వికెట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చిత్తుగా ఓడించింది. 2012లోనూ కేకేఆర్ తొలిసారి ఇదే వేదికపై టైటిల్ గెలవడం విశేషం. కేకేఆర్ తరఫున బరిలోకి దిగిన ఆరుగురు బౌలర్లూ వికెట్లు తీశారు. ఆరంభంలో స్టార్క్ (2/14), చివర్లో రస్సెల్ (3/19) రైజర్స్‌కు ముకుతాడు వేశారు. బ్యాటింగ్‌లో వెంకటేశ్ అయ్యర్ (26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 నాటౌట్) మెరుపు అర్ధసెంచరీ సాధించాడు. ముందుగా సన్‌రైజర్స్ 18.3 ఓవర్లలో 113 పరుగులకు ఆలౌటైంది. కమిన్స్ (24), మార్‌క్రమ్ (20) మాత్రమే ఓ మాదిరిగా ఆడారు. హర్షిత్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో కోల్‌కతా 10.3 ఓవర్లలో 2 వికెట్లకు 114 రన్స్ చేసి గెలిచింది. గుర్బాజ్ (39) ఆకట్టుకున్నాడు. కమిన్స్, షాబాజ్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా స్టార్క్ నిలిచాడు.


63 బంతుల్లోనే..: సునాయాస ఛేదనలో కోల్‌కతాకు ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదు. పిచ్ ఎలా ఉన్నా వెంకటేశ్ అయ్యర్ బాదుడునే నమ్ముకుని ఆరంభం నుంచే పరుగులు పిండుకున్నాడు. ఓపెనర్ గుర్బాజ్ అతడికి చక్కటి సహకారం అందించాడు. ఓపెనర్ నరైన్ (6)ను రెండో ఓవర్‌లోనే కమిన్స్ అవుట్ చేసినప్పటికీ.. ఆ సంతోషాన్ని ఆవిరి చేస్తూ వెంకటేశ్ విరుచుకుపడ్డాడు. మూడో ఓవర్‌లో అతడు 4,6,6తో 20 రన్స్ రాబట్టగా, ఆరో ఓవర్‌లోనూ వరుసగా 4,4,6,4తో మరో 20 రన్స్‌తో చెలరేగాడు. దీంతో పవర్‌ప్లేలోనే 72/1 స్కోరు రావడంతో సగానికి పైగా కేకేఆర్ ఛేదన పూర్తయింది. అటు తొమ్మిదో ఓవర్‌లో గుర్బాజ్ సిక్సర్‌తో జట్టు స్కోరు వందకు చేరింది. కానీ అదే ఓవర్‌లో షాబాజ్ అతడిని ఎల్బీ చేయడంతో రెండో వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అప్పటికి విజయానికి 67 బంతుల్లో కేవలం 12 పరుగులే అవసరమయ్యాయి. శ్రేయాస్ (6 నాటౌట్) వచ్చీ రాగానే ఫోర్ బాదగా.. అటు వెంకటేశ్ 24 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. చివరకు 10.3వ ఓవర్‌లో ఓ సింగిల్‌తో కోల్‌కతా సంబరాలు మిన్నంటగా.. రైజర్స్ నిరాశతో మైదానం వీడింది.

కుప్పకూల్చారు: టాస్ గెలిచిన సన్‌రైజర్స్ భారీస్కోరు ఆశతో తొలుత బ్యాటింగ్‌కు దిగింది. హార్డ్ హిట్టర్లతో కూడిన బ్యాటింగ్ లైనప్ అద్భుతాలు చేస్తుందనుకున్నా.. కేకేఆర్ బౌలర్ల రాణింపుతో ఒక్కో పరుగు కోసం చెమటోడ్చింది. స్వింగ్, బౌన్స్‌తో పాటు బంతిపై చక్కటి పట్టు దొరకడంతో పేసర్లు, స్పిన్నర్లు పండగ చేసుకున్నారు. కానీ పిచ్ ఎంత మందకొడిగా ఉన్నా రైజర్స్ బ్యాటర్లు 120 పరుగులు కూడా చేయలేకపోవడం గమనార్హం. ఆఖర్లో కమిన్స్ కాసేపు నిలవడంతో ఆ మాత్రం స్కోరైనా వచ్చింది. 21 పరుగులకే టాపార్డర్ వెనుదిరగడం కూడా దెబ్బతీసింది. కొత్త బంతితో స్టార్క్ ప్రత్యర్థిని షేక్ చేశాడు. తొలి ఓవర్‌లోనే కళ్లు చెదిరే బంతితో ఓపెనర్ అభిషేక్ (2)ను అవుట్ చేయగా.. తర్వాతి ఓవర్‌లోనే అత్యంత ప్రమాదక హెడ్ (0)ను పేసర్ వైభవ్ గోల్డెన్ డకౌట్‌తో పంపాడు. చివరి నాలుగు మ్యాచ్‌ల్లో అతడికిది మూడో డకౌట్ కాగా.. కేకేఆర్‌తో వరుసగా రెండోది. ఫామ్‌లో ఉన్న రాహుల్ త్రిపాఠి (9)తోనైనా స్కోరులో కదలిక వస్తుందనుకుంటే.. స్టార్క్ తన మూడో ఓవర్‌లో అతడిని కూడా అవుట్ చేశాడు. మార్‌క్రమ్ మాత్రం ఈసారి ఓపికను ప్రదర్శించి క్రీజులో నిలబడ్డాడు. ఆరో ఓవర్‌లో అతడి రెండు ఫోర్లు, నితీశ్ (13) సిక్సర్‌తో అత్యధికంగా 17 రన్స్ వచ్చాయి. దీంతో పవర్‌ప్లేలో జట్టు 40/3 స్కోరుతో నిలిచింది. అయితే నితీశ్ మరోసారి విఫలమై హర్షిత్ ఓవర్‌లో వెనుదిరిగాడు. ఈ దశలో మార్‌క్రమ్‌కు క్లాసెన్ జత కలవడంతో రైజర్స్ కుదురుకుంటుందనుకున్నా నిరాశే ఎదురైంది. రస్సెల్ వరుస ఓవర్లలో మార్‌క్రమ్, సమద్ (4)ల పనిబట్టాడు. 15వ ఓవర్‌లో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా హర్షిత్.. క్లాసెన్ (16)ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో కోల్‌కతా సంబరాల్లో మునిగింది. ఈ దశలో జట్టు స్కోరు 90/8 మాత్రమే. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితిలో కెప్టెన్ కమిన్స్ ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే 16వ ఓవర్‌లో అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను లాంగాన్‌లో స్టార్క్ వదిలేశాడు.
ఆ తర్వాత మరో క్యాచ్‌ను రస్సెల్ అందుకున్నా బౌండరీ లైన్‌పై పడడంతో సిక్సర్‌గా మారింది. అటు స్కోరు కూడా 100 దాట గలిగింది. అయితే తొమ్మిదో వికెట్‌కు 23 పరుగులు జత చేరాక ఉనాద్కట్ (4)ను నరైన్ ఎల్బీగా పంపాడు.
మరోవైపు రస్సెల్ ఓవర్‌లో ఎట్టకేలకు కమిన్స్ క్యాచ్‌ను స్టార్క్ పట్టేయడంతో రైజర్స్ ఆట 19 ఓవర్లలోపే ముగిసింది.

- టీ20 చరిత్రలోనే అత్యంత భారీ స్కోరు సాధించిన జట్టు.. వారి బ్యాటర్లు బరిలోకి దిగితే బౌలర్లు చేష్టలుడిగిపోవాల్సిందే.. ఈ ఒక్క సీజన్‌లోనే 287, 277, 266 పరుగులతో వామ్మో.. అనిపించారు. కానీ ఏం లాభం. అత్యంత కీలక ఫైనల్లో కనీసం 120 పరుగులు కూడా సాధించలేక బ్యాటర్లంతా తుస్సుమన్నారు. తొమ్మిదో నెంబర్ బ్యాటర్ కమిన్స్ (24) టాప్ స్కోరర్ అంటే వీరి ఆటతీరేమిటో తెలిసిపోతుంది. ఫలితం.. దారుణ పరాభవం.
- కోల్‌కతా నైట్‌రైడర్స్ మరోసారి సమష్టి ఆటతీరుతో కుమ్మేసింది. టాస్ ఫలితంతో సంబంధం లేకుండా బంతి చేతపట్టిన ప్రతీ బౌలర్ వికెట్ల వేట సాగించగా.. రైజర్స్ బ్యాటర్లు తమకు బ్యాటింగే రానట్టుగా పెవిలియన్ బాట పట్టారు. అటు స్వల్ప ఛేదనలో వెంకటేశ్ అయ్యర్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగి కేవలం 10.3 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఏకపక్షంగా ఫైనల్‌ను ముగించిన కోల్‌కతా చెపాక్‌లో 'తీన్‌మార్'తో చిందులు వేసింది.
- 46 అభిషేక్ శర్మ కొట్టిన సిక్సర్లు. ఈ సీజన్‌లో ఇవే అత్యధికం. క్లాసెన్ (38) రెండో స్థానంలో ఉన్నాడు.
- ఐపీఎల్ ఫైనల్లో అత్యల్ప స్కోరు నమోదు చేసిన జట్టుగా సన్‌రైజర్స్. అలాగే ఫైనల్లో ఓ టీమ్ నుంచి ఒక్క బ్యాటర్ కూడా 30 పరుగులు చేయకపోవడం ఇదే తొలిసారి.
- ఐపీఎల్‌లో రెండు జట్ల (ఢిల్లీ, కోల్‌కతా) తరఫున ఫైనల్లో ఆడిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్.
- బంతుల పరంగా (57) ఐపీఎల్ ఫైనల్లో ఇదే అతి భారీ విజయం
- ఫైనల్లో అత్యధిక పవర్‌ప్లే (72/1) స్కోరు సాధించిన జట్టుగా కోల్‌కతా
- ఓ సీజన్‌లో అతి తక్కువ ఓటములు (3) సాధించిన జట్టుగా రాజస్థాన్ (2008)తో సమంగా నిలిచిన కోల్‌కతా
- ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు (287) సాధించడమే కాకుండా ఫైనల్లోనూ స్వల్ప స్కోరు (113) సాధించిన జట్టుగా సన్‌రైజర్స్
- ఐపీఎల్‌లో సన్‌రైజర్స్‌కిది రెండో అత్యల్ప స్కోరు (113). గతంలో 96, 113 పరుగులు చేసింది.
- కోల్‌కతాకిది మూడో ఐపీఎల్ టైటిల్. గంభీర్ సారథ్యంలో 2012, 2014లో విజేతగా నిలిచింది.
- ఈ సీజన్‌లో నమోదైన మొత్తం సెంచరీలు. బట్లర్ అత్యధికంగా 2 శతకాలు బాదగా.. కోహ్లీ, జైస్వాల్, సూర్యకుమార్, విల్ జాక్స్, బెయిర్‌స్టో, సాయి సుదర్శన్, గిల్, నరైన్, రుతురాజ్, హెడ్, రోహిత్, స్టొయినిస్ ఒక్కో సెంచరీ కొట్టారు.
- పంజాబ్ బౌలర్ హర్షల్ పటేల్ పడగొట్టిన వికెట్లు. అత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకున్నాడు.
- ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లీ చేసిన పరుగులివి. అత్యధిక పరుగుల్లో టాప్‌గా నిలిచి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు.

## నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు

**రాజేంద్రనగర్, మే 26(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని విద్యుత్ పీటర్ , చింతల్ మెట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు, సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ చారి తెలిపారు .



### మైలార్ దేవ్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో...

మైలార్ దేవ్ పల్లి విద్యుత్ లీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మొగల్స్ కాలనీ, ఎండి పల్లి, లాల్ బహదూర్ నగర్, బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ప్రగతి కాలనీ బృందావన్ కాలనీ టాటా నగర్, పల్లె చెరువు విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు పల్లె చెరువు పారిశ్రామిక వాడ, తమిళ్ బస్తి, అలీ నగర్, బండ్లగూడ విద్యుత్ ఫిల్టర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు వీకర్ సెక్షన్ కాలనీ, వినాయక నగర్, హరిజన్ బస్తి, పల్లె చెరువు, ఎం ఎం కాలనీ, రీగల్ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు అన్మోల్ గార్డెన్, అహమ్మద్ నగర్ పారిశ్రామిక వాడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

### కాటేదాన్ సెక్షన్ పరిధిలో...

మైలార్ దేవుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బికే పురం విద్యుత్ ఫిట్టర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగున్నర వరకు రోషన్ కాలనీ, శర్మ కాలనీ, బికే పురం, నవశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో అక్బర్ కాలనీ సైఫి కాలనీ జైన్ కాలనీ, ఆదిల్ ష కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని కాటేదాన్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

### హిమాయత్ సాగర్ సెక్షన్ పరిధిలో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో సోమవారం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు సన్ సిటీ, పి అండ్ టీ కాలనీ, ఏబిసిడి స్పెషల్ బ్లాక్స్, విశ్వాస్ టౌన్ ప్రాంతాలు, హిమాయత్ సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు పోలీసు అకాడమీ ప్రాంతం, రత్న కుమార్ వెంచర్, అప్ప టోల్గేట్ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు, దర్గా విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హిమాయత్ సాగర్ గ్రామం అప్ప ప్రధాన దారి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ పి శ్రీనివాస్ తెలిపారు.

### శాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో..

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ముచ్చింతల, శంకరాపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ కొమ్మలు తొలగించడానికి మదనపల్లి ,షాపూర్,అలీకోల్ తాండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో...

శంషాబాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మధురానగర్ విద్యుత్ ఫీడర్ రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శంషాబాద్ ఆర్ బి నగర్ మిషన్ కాంపౌండ్ ,హుడా కాలనీ సంపత్ నగర్,కేఎల్‌సిసి, మధురానగర్, ఆదర్శ నగర్, శ్రీనివాస కాలనీ, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రాంతం, రాల్లగూడ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.



వర్షానికి కూలిన చెట్టు

## గాలి వాన భీభత్సం...

### కూలిన భారీ వృక్షాలు - విరిగిన విద్యుత్ స్తంభాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 26(నమస్తే ఉదయం):**
ప్రకృతి బీభత్సానికి గద్వాల నియోజకవర్గం అతలాకూతలం అయ్యింది. ఆదివారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా భారీ గాలి దుమారంతో కురిసిన వాన ప్రజలను ఇబ్బందుల్లో పడేసింది. గద్వాల నియోజకవర్గం గద్వాల, ధరూర్, కేటిదొడ్డి మండలాలో ఈదురు గాలులతో కూ డిన భారీ వర్షం కురిసింది. పలు చోట్ల చెట్లు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గద్వాల అయిజ ప్రధాన రహదారి పరుమాల స్టేజ్ వద్ద ఈదురుగాలులకు చెట్లు నేల కూలి రోడ్డు మీద పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. అదే విధంగా గద్వాల జూరాల డ్యాం ప్రధాన రహదారి శెట్టి ఆత్మకూరు శివారులో ఈదురుగాలులకు చెట్లు నెలకొరిగి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దాంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సిబ్బంది లైన్లపై పడ్డ చెట్లకొమ్మలను తొలగించి, విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు.



మణికొండలో లాండ్రీ షాపును ప్రారంభిస్తున్న బిజెపి నాయకులు రఘునందన్ రావు

## వేగంగా అభివృద్ధి చెందుతున్న జనాభాకు అనుగుణంగా సంస్థలు రావాలి

### నూతన క్లీన్ ప్లస్ లాండ్రీని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

**రాజేంద్రనగర్,మే26(నమస్తే ఉదయం):**
నగర శివారులో పెరుగుతున్న జనాభా కనుగొనంగా ప్రజలకు వసతులు, వ్యాపార సంస్థలు రావలసిన అవసరం ఉందని బిజెపి నాయకులు రఘునందన్ రావు అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీలోని భాగ్యలక్ష్మికాలనీ, ఓయుకాలనీలోని నూతన క్లీన్ ప్లస్ లాండ్రీ (డ్రైక్లీన్) షాపును మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి,మాజీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రారంభించారు. డ్రైక్లీన్ షాపు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షాపు యజమాన్యం రఘునందన్ రావుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ యువత సొంత కాలపై నిలబడి,అభివృద్ధి చెంది ప్రయోజకులు కావాలన్నారు. అలాగే తమ కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రైక్లీన్ యజమానులు విశాల్ కుమార్,భరత్, సందీప్,రాజు,మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి. బీరప్ప,మాజీ ఎంపీటీసీ ఎం. రాఘవరెడ్డి,కోఆప్షన్ సభ్యులు జె. సిద్ధప్ప,యువ మోర్చా నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



రఘునందన్ రావణ సన్మానిస్తున్న లాండ్రీ షాప్ నిర్వాహకులు

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.